# మొదటి గేట్వే ఆఫ్ ఇండియా డైలాగ్ : భౌగోళిక రాజనీతిని వాణిజ్యం కలిసే చోటు

జూన్ 13, 2016

ముంబాయి లో 13-14 జూన్, 2016 న మొదటి గేట్వే ఆఫ్ ఇండియా డైలాగ్ ను గేట్వే హౌస్ తో కలిసి భారత విదేశాంగ శాఖ నిర్వహిస్తున్నది.

భారత్ యొక్క ప్రత్యేక స్థితి నేపధ్యంలో రూపుదిద్దుకున్న ఈ అంతర్జాతీయ భౌగోళిక-ఆర్థిక సమావేశము, ఆర్థిక మరియు వ్యూహాత్మక లక్ష్యాలను అనుసంధానం చేసే విషయం లో విశ్వవ్యాప్తమైన చర్చను అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తుంది. భారత వాణిజ్య కేంద్ర బిందువు అయిన ముంబాయి లో జరిగే ఈ సమావేశము భారత వ్యూహాత్మక మరియు వాణిజ్య ప్రయోజనాలను ముందుకు తీసుకు వెళ్ళటంలో ఆర్థిక దౌత్యనీతి మరియు కార్పొరేట్ ఎంగేజ్మెంట్ యొక్క పాత్రను ప్రధానంగా చెపుతుంది.

‘ భౌగోళిక రాజనీతిని వాణిజ్యం కలిసే చోటు ‘ అన్న థీమ్ పై దృష్టి పెడుతున్న ఈ చర్చా కార్యక్రమములో దాదాపు 20 దేశాలనుండి 100 మంది కి పైగా పాల్గొంటున్నారు. 13 జూన్, 2016 న జరిగే ప్రారంభ సదస్సు లో భారత విదేశాంగ శాఖ కార్యదర్శి ఎస్. జైశంకర్ మరియు శ్రీ లంక ఉప విదేశాంగ మంత్రి, హర్ష డి సిల్వా తమ కీనోట్ ఉపన్యాసాలు ఇస్తారు. 14 జూన్, 2016 న జరిగే ముగింపు సదస్సు లో విదేశాంగ రాజ్య మంత్రి, జనరల్ (డా.) వి. కే. సింగ్ ప్రసంగిస్తారు.

న్యూ ఢిల్లీ
జూన్ 13, 2016